## తొక్కిసలాట మృతులకు ఏపీ ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం

తిరుపతి: తిరుపతిలో తొక్కిసలాట మృతులకు రూ. 25లక్షల పరిహారం అందించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోగా 48 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రానికి చెందిన మంత్రులు మృతుల కుటుంబ సభ్యులను, ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ఏపీ హోంమంత్రి వంగలపూడిఅనిత , మంత్రి సత్యగాని ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తిరుపతి ఘటన ప్రమాదమా.. కుట్రా అనేకోణంలోవిచారణచేపడుతామనివెల్లడించారు. ఎవరి వైఫల్యం ఉందో అనేది సీసీకెమెరాలద్వారా తెలుస్తుందని అన్నారు. బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 10-01-2025 సంపుటి : 06 సంచిక : 237 పేజీలు : 8 వెల : రూ 3-00


# తిరుపతి ఘటనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



అమరావతి: తిరుపతి ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ ఘటనకు కారణమైన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే రెండు కేసులు నమోదు చేశామని అధికారులు తెలిపారు. బాధ్యులు ఎవరనేది వెంటనే ఫిక్స్ చేయాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. బైరాగిపట్టెడ వద్ద లోపల ఉన్న ఒక మహిళకు గాలి ఆడక స్పృహ తప్పి పడిపోయిందని, ఆమెను కాపాడేందుకు అక్కడి డీఎస్పీ గేటు తీశారని పోలీసులు నివేదికలో తెలిపారు. దర్శనం టిక్కెట్లు కోసం గేటు తీశారని భావించి ఒక్కసారిగా భక్తులు బయటకు వచ్చారని చెప్పారు. గేటు తీయడంతోనే తొక్కిసలాట ప్రారంభమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయంలో భక్తులు ఎక్కువ మంది వస్తున్నారని అధికారులకు స్థానిక జర్నలిస్టులు చెప్పారని అన్నారు. తొక్కిసలాట జరిగే ప్రమాదముందని చెప్పినప్పటికీ అధికారుల నుంచి పూర్ రెస్పాన్స్ ఎందుకు ఉందని నిలదీశారు. అసలు టీటీడీ ఈఓకు సమాచారం ఎప్పుడు వచ్చిందని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. భక్తుల ఏర్పాట్లపై మీ ప్లానింగ్ ఏమిటని అడిగారు. భక్తులు వస్తారని తెలిసి ప్లానింగ్ ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పోలీస్, టీటీడీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం ఉందని నివేదికలో తెలిపారు. బాధ్యులను ఫిక్స్ చేసి వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. అసలు కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఎందుకు పెట్టలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ఈ ఘటనలో అధికారుల వైఫల్యం స్పష్టంగా ఉందని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు భారీగా వస్తారని తెలిసీ ముందుగానే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ప్రధాని మోదీ పర్యటన.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు



విశాఖపట్నం, జనవరి 09: విశాఖపటాన్ని ఐటీకి ప్రధాన కేంద్రంగా తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అందులోభాగంగా త్వరలో ఐటీ దిగ్గజ సంస్థలు.. విశాఖపట్నంకు రానున్నాయని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయని చెప్పారు. ప్రపంచంలోనే విశాఖను గర్వ కారణమైన నగరంగా తయారు చేయాలని ముందుకు వెళుతోన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం వేదికగా డిజిటల్ టెక్నాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతోంది. రెండో రోజు గురువారం జరుగుతోన్న ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నిన్న విశాఖపట్నంలో ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభ నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని గుర్తు చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రధాని మోదీ ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఉత్తరాంధ్రవాసుల చిరకాల కోరిక దక్షిణ కోస్తా రైల్వే జోన్ ముఖ్య కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపన చేశారన్నారు. ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మార్చే ప్రాజెక్టులు వచ్చాయని పేర్కొన్నారు.

# యాక్సిస్ బ్యాంక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 09-నంద్యాల పట్టణం పద్మావతి నగర్ సమీపంలో ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద బ్యాంకింగ్ సంస్థగా ఉన్న యాక్సిస్ బ్యాంక్ ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గురువారం ప్రారంభించారు. కొత్తగా ప్రారంభించిన యాక్సిస్ బ్యాంక్ లో వ్యక్తిగత బ్యాంకింగ్, డిజిటల్ బ్యాంకింగ్, లోన్ ప్రొడక్ట్లు (వ్యక్తిగత, బంగారం, ఇల్లు, వాహనం, వర్కింగ్ క్యాపిటల్, టర్మ్ మొదలైనవి), బీమా సౌకర్యం, ఎంఎస్ఎంఈలతో పాటు వ్యవసాయం, రిటైల్ వ్యాపారాలకు విస్తృత శ్రేణి బ్యాంకింగ్ సేవలను అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# తిరుపతి ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్







తిరుపతి : తిరుపతిలో నిన్న తొక్కిస లాటలో గాయపడ్డ క్షతగాత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేర్వేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా రుయా, స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను ఒక్కొక్క బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు మహిళలకు చికిత్స నిమిత్తం ఐదు లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి లక్ష రూపాయల పరిహారం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. గాయపడ్డ భక్తులు అధైర్య పడవద్దని సూచించారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకు నేంతవరకు వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వ మే భర్తిస్తుందని అన్నారు. గాయపడ్డ భక్తులు స్వామివారి దర్శనం కోరే వారికి దైవదర్శనం కల్పిస్తామన్నారు .డిప్యూటీ సీఎంకు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఎస్పీ చెంచుబాబు ఘటన వివరాలను వివరించారు. భక్తులను క్యూలైన్లలోకి ఒకేసారి ఎందుకు వదిలారని ప్రశ్నించారు. హైవేకు దగ్గరగా ఉండటంతో పద్మా వతి పార్కుకు భారీగా వచ్చారని అధికారులు తెలిపారు. తిరుపతి బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన పద్మావతి పార్క్‌ను పవన్ కల్యాణ్ పరిశీలించారు .

# వారిద్దరిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్

తిరుపతి, జనవరి 09: తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. తిరుపతిలో తప్పు జరిగింది క్షమించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాన్యుల దర్శనాలపై దృష్టి పెట్టాలని టీటీడీకి సూచించారు. రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతకు ముందు తిరుపతిలోని బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. భక్తులను ఒకే సారి ఎందుకు వదిలారంటూ వారిని ప్రశ్నించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పరామర్శించారు.




దేవదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్
శ్రీ మద్దులేటి నరసింహ స్వామి వారి దేవస్థానము
ఆర్.యస్.రంగాపురం (గ్రామము), బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా.



ఆహ్వానము
శ్రీ క్రోధి నామ సంవత్సర
ముక్కోటి ఏకాదశి మహోత్సవములు - 2024-25
08-01-2025 నుండి 11-01-2025 వరకు

ఉత్సవ కార్యక్రమాలు తేదీ: 08-01-2025 - పుష్య శుద్ధ నవమి బుధవారం
ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
సాయంత్రం : 4.00 గంటలకు అంకురార్పణ, కలశపూజ, హోమము, మహామంగళహారతి, సహస్ర దీపాలంకరణ సేవ
సాయంత్రం : 7.00 గంటలకు హనుమద్వాహనముపై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు.
రాత్రి : గం. 9.00 లకు ఘంటసాల సంగీత విభావరి గుంతకల్లు వారిచే వివిధ పాటల ఆలాపన, శ్రీ సాయి ఆర్కెస్ట్రా ఈవెంట్స్

తేదీ: 09-01-2025 - పుష్య శుద్ధ దశమి గురువారం
ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, సుదర్శన హోమము, మహా మంగళహారతి
సాయంత్రం : 4.00 గంటలకు గజవాహనంపై శ్రీ స్వామి అమ్మవార్ల వేంచేపు చివరగా వేదస్వస్తి ఊరేగింపు
రాత్రి: 7.00 గంటల నుండి గజవాహనం పై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు జరుగును.
రాత్రి: 9.00 గంటల నుండి భక్త చింతామణి గొప్ప పౌరాణిక నాట్య ప్రదర్శన.

తేదీ : 10-01-2025 - పుష్య శుద్ధ ఏకాదశి శుక్రవారము
ఉదయం: 3.30 గంటలకు ప్రత్యేక పూజలు, ఉదయం 4.30 గంటలకు ఉత్తర ద్వార దర్శనము
ఉదయం: 10.00 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు తెప్పోత్సవము నిర్వహించబడును.
సాయంత్రం: 4.00 గంటలకు చెక్కభజనలు, కోలన్నకట్టెలు మధ్య శ్రీస్వామి అమ్మవార్ల రథోత్సవము జరుగును.

తేదీ : 11-01-2025 - పుష్య శుద్ధ ద్వాదశి శనివారము
ఉదయం: 9.00 గంటలకు చతుస్థానార్చన, బలిహరణ, మహాపూర్ణాహుతి, చక్రస్నానము, ఉదయం: 10.00 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించబడును. సాయంత్రం: 5.30 గంటలకు మద్దిలేరు వాగు కోనేరు శ్రీస్వామి అమ్మవార్ల తెప్పోత్సవము జరుగును.

దేవస్థానం అభివృద్ధి కొరకు భక్తులు విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

అభివృద్ధి పనులకు : A/c No. 10191010014831 IFSC UBIN0810193
గోశాల అభివృద్ధి పనులకు : A/c No. 91166310880 IFSC APGB0003209
నిత్యాన్నదాన సత్రము నిర్వహణ & అభివృద్ధి A/c No. 91166311001 IFSC APDB0003209

భక్తులకు సమాచారం నిమిత్తము ఫోన్ నెంబర్లు
దేవస్థానం కార్యాలయము ఫోన్ నెం: 83339 07850
రూము బుకింగ్ ఫోన్ నెం: 83339 07851
శానిటేషన్ (క్లీనింగ్) కొరకు ఫోన్ నెం: 83339 07852
నీటి సరఫరా కొరకు ఫోన్ నెం: 83339 07853
ఎలక్ట్రీషియన్ ఫోన్ నెం: 83339 07854

శ్రీ యం.రామాంజనేయులు
ఉపకమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి
వేద పండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది

# సంపాదకీయం

శుక్రవారం 10-01-2025

## వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా...

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్–హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది.పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్ళుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది.ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే.అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి.ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు.

# మన బ్రతుకులు మారేది ఎన్నడు

### ప్రముఖ గాయకుడు, సంఘ సేవకులు,గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో శశి రాగాలు, వీడియో ఆడియో ఆవిష్కరణ

### ఖని, కూరగాయల మార్కెట్లో ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆడియో వీడియో రిలీజ్ ఫంక్షన్

గోదావరి ఖని జనవరి 9, (న్యూస్ పల్స్) ప్రముఖ గాయకులు సంఘ సేవకులు, కోల్ బెల్ట్ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డ, గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో రూపొందించిన, మన బతుకులు మారేది ఎన్నడు,, ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్,శశి రాగాలు, పేరిట బుధవారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ హోల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు దుండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరణ జరిగింది, ప్రముఖ జర్నలిస్టు స్వచ్ఛంద సంస్థల సలహాదారులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఆడియో వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దునీడెమల్లేశం, ప్రముఖ బుల్లితెర వెండితెర దర్శకులు దామెర శంకర్, ప్రముఖ,సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,,లు, అతిథుల అందరి సమక్షంలో ఆవిష్కరించారు, సామాన్య ప్రజల బతుకులను కళ్ళకు అద్దినట్టు ఆడియో వీడియో రూపొందించిన, గాయకులు గద్దల శశి భూషణ్ ను, పలువురు అభినందించారు.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజల ప్రధానంగా హోల్ సేల్, కూరగాయల మార్కెట్, చికెన్,మటన్, ఫిష్ మార్కెట్ వ్యాపారులతో అవినాభావ సంబంధంతోపాటు మార్కెట్ కి వచ్చే వినియోగదారులను ఆత్మీయంగా పలకరించే గద్దల శశిభూషణ్ మరిన్ని ప్రజల బతుకులకు సంబంధించిన వీడియో ఆడియోలు చేయాలని పలువురు అతిథులు కోరారు, మన బ్రతుకులు మారేది ఎన్నడు వీడియోలో నటించిన దామెర రాజేష్ ను కూడా పలువురు అభినందించారు, ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ఆడియో వీడియో రిలీజ్ చేసిన గద్దల శశి భూషణ్ ను, కూరగాయల మార్కెట్ చికెన్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు దయానంద్ గాంధీ అధ్యక్షతన,జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, దునీడే మల్లేశం, ప్రముఖ దర్శకులు దామెరశంకర్, ప్రముఖ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, డైరెక్టర్ నగునూరి విజయ్ కుమార్ గోదావరి కళా సంఘాల సమైక్య గౌరవ సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మ్యాదరి వాసు, డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,ప్రముఖ మేకప్‌బిస్ట్ తిప్ప బత్తిని అంజి,, మటన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి కార్ రాము,చికెన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ముజాహిద్, కూరగాయల మార్కెట్, మటన్ చికెన్ ఫిష్ హోల్ సేల్ మార్కెట్ వ్యాపారులు అసోసియేషన్ నాయకులు, నల్ల రవీందర్ ఆడెపు విటల్ కలవేని సంపత్, ఆడపు చంద్రశేఖర్ చందు మహమ్మద్ ఖలీమ్ ఆర్వి,, సాదిక్, మిట్టపల్లి మొగిలి ,వెంకటేష్ మల్లయ్య పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన దాట్ల ఫౌండేషన్






హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ సర్కార్ అనుసంధానంతో.. డాక్టర్ విజయ్‌కుమార్ డాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ కలిసి.. నగరంలోని బొల్లారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభిం చింది. నిరుద్యోగ యువతతో పాటు ఇతరుల్లో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్కిల్ సెంటర్ పనిచేయనున్నది. ఈ నైపుణ్య శిక్షణా కేంద్రంలో పరిశ్రమల సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు. సమగ్రమైన జీవనోపాధి కల్పించే రీతిలో వ్యక్తులను తీర్చిదిద్దనున్నారు. ఫార్మా, టైలరింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, డిజిటల్ కమ్యూనికేష, రిటేలింగ్ లాంటి రంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షణ ఇవ్వనున్నది. స్థానిక యువత శిక్షణ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ప్రతి శిక్షణా కార్యక్రమం మూడు నెలల పాటు ఉంటుంది.శిక్షణ పొందిన, సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్లు.. ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఇక వొకేషనల్ కోర్సులకు కోసం ప్రత్యేకమైన విద్యార్హతలు ఏమీ అవసరం లేదు. కానీ ఇండస్ట్రియల్ కోర్సుల్లో శిక్షణ పొందాంటే మాత్రం .. పది లేదా ఐటీఐ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ పూర్తి అయి ఉండాలి. పిల్లలు ఉన్న తల్లులు కూడా ఇక్కడ శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేశారు.నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజాభివృద్ధి సాధించాలన్న తమ అంకితభావానికి ఈ కేంద్రం ఓ గీటురాయి అవుతుందని డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ త్రిశన్య రాజు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సమాజ సాధికారత సాధించడం మార్పు వైపు ప్రయాణం అవుతుందని, ఇది కేవలం మిషన్ మాత్రమే కాదు అన్నారు. నిరుద్యోగ యువతలోని సామర్థ్యాన్ని.. బీఈ సిల్క్ సెంటర్ ద్వారా ..ఓ అవకాశంగా మార్చి, సమగ్ర అభివృద్ధి దిశగా, బంగారు భవిష్యత్తును అందించేలా మార్చనున్నట్లు చెప్పారు.ఖాళీగా ఉన్న జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను .. బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా దాట్ల ఫౌండేషన్ మార్చింది. వీటిల్లో క్లాస్ రూమ్‌లు, క్యాంటీన్, కౌన్సిలింగ్ రూమ్, ఫార్మా ట్రైనింగ్ ల్యాబ్‌లు, 16 సీట్ల కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సెంటర్‌లో సుమారు 180 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి ఏడాది దాదాపు 720 మంది వరకు ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉన్నది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఈ డైరెక్టర్ ఇదిరా పీ రాజు, లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈవో గౌతమ్ భట్టాచార్య పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ మాట్లాడుతున్నారు

హైదరాబాద్,మాజీ మంత్రి కేటీఆర్ పై ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారు. సుప్రీంకోర్టు, హైకోర్టులలో కేటీఆర్ కు ఊరట లభించలేదు.మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేటీఆర్ కు హైదరాబాద్ పై ఒక స్పష్టత లేదు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్లకు పాల్పడ్డారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారు. కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబాయ్ కాదా... లిక్కర్ స్కామ్ లో చెల్లె కవిత ఇరుక్కుని ఊచలు లెక్క పెట్టింది నిజం కాదా.. చత్తీస్గఢ్ లో అదానీ తో కెసిఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటి. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెరలేపింది కేటీఆర్ ఏ. కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాష్ట్రం దోపిడీకి గురైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు. ఐటీ రంగంలో హైదరాబాదును అభివృద్ధి చేశామని ఒక బోగస్ ప్రచారానికి కేటీఆర్ తెరలేపాడు. ) ప్రభుత్వ శాఖల్లో కేటీఆర్ చేసిన అవినీతి చిట్టాను ఒక్కొక్కటిగా వెలుగులోకి తెస్తున్నాం.

# స్మశాన స్థలం పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 09- నంద్యాల పట్టణం 38 వార్డ్ వైయస్సార్ నగర్ టిడ్కో ఇళ్ల దగ్గర ఉన్నటువంటి స్మశాన వాటిక స్థలాన్ని గురువారం రాష్ట్ర టిడిపి నాయకులు ఎన్ఎండి ఫయాజ్. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. ఎమ్ ఈ గురప్పయాదవ్ వైయస్ ఆర్ నగర్ టిడిపి పార్టీ ఇన్ చార్జ్ దేరెడ్డి శివనాగిరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కి ఎన్ ఎమ్ డి ఫయాజ్ పలు సూచనలిచ్చారు. శానిటేషన్ సూపరైజర్ మురలీధర్. లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు

# పేర్లు నమోదు చేసుకోండి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 09-పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా నంద్యాల మున్సిపల్ ఆఫీస్ నందు వివిధ రకాలైన సేవలు అందించే వారు అనగా ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రిషియన్, ఎసి, గ్రిజర్, టీవి, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, రిపైర్ చేసేవారు, బ్యూటీషియన్, పెయింటర్, మొదలైన సేవలు అందించే వారు పేర్లు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అందరికీ నైపుణ్య అభివృద్ధి శిక్షణ ద్వారా సర్టిఫికెట్ తో పాటు అర్హత పొందిన వారికి హె?మ్ ట్రాయిగిల్ ప్లాట్ ఫాం ద్వారా వీరినీ ఆన్ బోర్డింగ్ చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడునని అన్నారు సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు 10 వతేదిన మున్సిపల్ ఆఫీస్ నందు మెగా మేళ నిర్వహించడం జరుగుతుంది. మీ వివరాలు మెప్మా కార్యాలయంలో నమోదు చేసుకోనవలసినదిగా సూచించారు.

# నంది సంస్థల ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 09-నంద్యాల పట్టణం నంది పైపుల సంస్థ నందు,నంది సంస్థల యాజమాన్యం శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో గురువారం నంది సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమాన్ని నంది సంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి గారి మనవడు సిద్ధార్థ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు రామిరెడ్డి, వంశీ ,మహేశ్వర్ రెడ్డి ,కార్తీక్, వెంకట్ ,శివారెడ్డి, రామ్మోహన్, గోపాల్ రెడ్డి మరియు ఉద్యోగస్థులు ఉన్నారు

# ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ముద్దం నాగ నవీన్

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 09-నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లో నంద్యాల పట్టణం 19 వ వార్డుకు చెందిన ప్రముఖ విద్యార్థి , యువజన ప్రజాసంఘాల నాయకులు ముద్దం నాగ నవీన్ సభ్యుడిగా నియామకం అయ్యారు,గత15సంవత్సరాలుగా ప్రజా సేవలో , బడుగు బలహీనులకు , అణగారిన దళిత వర్గాలకు అయన చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి , యువజన , ప్రజాసంఘాల నాయకులు హర్షము వ్యక్తం చేశారు.



# సంక్రాంతికి టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదిల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 19, 20 తేదిల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదిలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదిల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో



ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. పధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను లిలిలి.బిణబితీబిఞ.ఏబీబ.తిని వెబ్ సైట్ లో చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బండారి




చర్లపల్లి, జనవరి 9 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయను న్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవేత్తల భవనంలో(సీఐఏ)చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బీఏ.పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమి క్రిస్మస్‌వేడుకలకు ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చిల వద్ద సౌకర్యాలు కల్పించమన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న చర్చిల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా సౌకర్యాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ను పలు పార్టీలకు చెందిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, నియోజకవర్గం క్రిస్టియన్ సంఘాల కోఆర్డినేటర్ సద్గుణరావు, జాన్, మణిక్యాల్‌రావు, సామ్యేల్, విద్యసాగర్, స్టీఫెన్, జైపాల్, నాగేశ్వర్‌రావు, శేఖర్, కిశోర్, సాధు సుందర్‌సింగ్, డానియల్, సామెల్, సాల్మాన్‌రాజు, రాజు, అనిల్ లోక్‌నాథ్, డాక్టర్ మాదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు మేధాశక్తి దోహదపడతాయి.

## ముగ్గులు వేయడం ఆరోగ్యానికి మేలు.

గోదావరిఖని జనవరి 9, (న్యూస్ పల్స్) ముగ్గుల పోటీలు మేదశక్తి దోహదపడతాయని, ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్,సురభి శ్రీధర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో, ప్లే స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్, అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి, హాజరై మాట్లాడారు.రంగోలి' అనేది సంస్కృత పదం 'రంగవల్లి' నుంచి వచ్చింది. 'రంగ్' అంటే 'రంగు', 'అవల్లి' అంటే 'వరుసలు, గీతలు' అని అర్థం. ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని, ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదలనిచ్చే లక్ష్మి దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు.ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న ,వాణిశ్రీ, సుమలత, మాధవి, అనుష తో పాటు శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన బ్రతుకులు మారేది ఎన్నడు

## ప్రముఖ గాయకుడు, సంఘ సేవకులు,గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో శశి రాగాలు, వీడియో ఆడియో ఆవిష్కరణ

## ఖని, కూరగాయల మార్కెట్లో ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆడియో వీడియో రిలీజ్ ఫంక్షన్


గోదావరి ఖని జనవరి 9, (న్యూస్ పల్స్) ప్రముఖ గాయకులు సంఘ సేవకులు, కోల్ బెల్ట్ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డ, గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో రూపొందించిన, మన బతుకులు మారేది ఎన్నడు,, ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్,శశి రాగాలు, పేరిట బుధవారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ హోల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు దుండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరణ జరిగింది, ప్రముఖ జర్నలిస్టు స్వచ్ఛంద సంస్థల సలహాదారులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఆడియో వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దునీడెమల్లేశం, ప్రముఖ బుల్లితెర వెండితెర దర్శకులు దామెర శంకర్, ప్రముఖ,సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,,లు, అతిథుల అందరి సమక్షంలో ఆవిష్కరించారు, సామాన్య ప్రజల బతుకులను కళ్ళకు అద్దినట్టు ఆడియో వీడియో రూపొందించిన, గాయకులు గద్దల శశి భూషణ్ ను, పలువురు అభినందించారు.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజల ప్రధానంగా హోల్ సేల్, కూరగాయల మార్కెట్, చికెన్,మటన్, ఫిష్ మార్కెట్ వ్యాపారులతో అవినాభావ సంబంధంతోపాటు మార్కెట్ కి వచ్చే వినియోగదారులను ఆత్మీయంగా పలకరించే గద్దల శశిభూషణ్ మరిన్ని ప్రజల బతుకులకు సంబంధించిన వీడియో ఆడియోలు చేయాలని పలువురు అతిథులు కోరారు, మన బ్రతుకులు మారేది ఎన్నడు వీడియోలో నటించిన దామెర రాజేష్ ను కూడా పలువురు అభినందించారు, ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ఆడియో వీడియో రిలీజ్ చేసిన గద్దల శశి భూషణ్ ను, కూరగాయల మార్కెట్ చికెన్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు దయానంద్ గాంధీ అధ్యక్షతన,జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, దునీడే మల్లేశం, ప్రముఖ దర్శకులు దామెరశంకర్, ప్రముఖ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, డైరెక్టర్ నగునూరి విజయ్ కుమార్ గోదావరి కళా సంఘాల సమైక్య గౌరవ సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మ్యాదరి వాసు, డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,ప్రముఖ మేకబిస్ట్ తిప్ప బత్తిని అంజి,, మటన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి కార్ రాము,చికెన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ముజాహిద్, కూరగాయల మార్కెట్, మటన్ చికెన్ ఫిష్ హోల్ సేల్ మార్కెట్ వ్యాపారులు అసోసియేషన్ నాయకులు, నల్ల రవీందర్ ఆడెపు విటల్ కలవేని సంపత్, ఆడపు చంద్రశేఖర్ చందు మహమ్మద్ ఖలీమ్ ఆర్వి,, సాదిక్, మిట్టపల్లి మొగిలి ,వెంకటేష్ మల్లయ్య పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ రెడ్డి లాంటి బ్రోకర్లకు కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదు : రావుల శ్రీధర్ రెడ్డి



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ తప్పుడు కేసులు పెట్టింది. కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తే కాంగ్రెస్ నేతలు శునకానందం పొందుతున్నారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రసన్నం కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి చిల్లరమల్లర మాటలు మాట్లాడుతున్నారు. చామల కిరణ్ రెడ్డి లాంటి బ్రోకర్లు కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు. చామల కిరణ్ రెడ్డి పేమెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చి ఎంపీ అయ్యారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ పని చేసి పదేళ్లు మంత్రి అయ్యారు . చామల కిరణ్ రెడ్డి రేవంత్ రెడ్డి మోచేతి నీళ్లు తాగి ఎంపీ అయ్యాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక లక్షా 37 వేల కోట్లు అప్పుల్లోఎవరి వాటా ఎంతో చెప్పాలన్నారు. రాష్ట్రం కోసం కాంగ్రెస్ ఎంపీలు ఒక్క రోజు ప్రెస్ మీట్ పెట్టలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో చామల కిరణ్ రెడ్డి ఎక్కడ ఉన్నాడని సూటిగా ప్రశ్నించారు. క్విడ్ ప్రో కో అంటే తెలియని వాళ్లు కూడా చిల్లరమల్లరగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేటీఆర్ పై కేసులు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కేటీఆర్ ను తిట్టి వార్తల్లో ఉండాలని అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవిని కొనుక్కున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇష్టం వచ్చినట్లుమాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో కాంట్రాక్టులు చేసేదిఎవరు? మీకు వచ్చే వాటాలు ఎంత? అని నిలదీశారు. ఫార్ములా ఈ కేస్ శుద్ధ అబద్ధం. కేటీఆర్ విచారణపై లీకులు ఇస్తున్నారు. మాకు న్యాయ వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ క్లిన్ చిట్‌తో బయటకు వస్తారని స్పష్టం చేశారు.

# ప్రయాణికుడి బ్యాగ్‌లో మొసలి తల.. ఎయిర్‌పోర్ట్‌లో స్వాధీనం




న్యూఢిల్లీ: ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఒక ప్రయాణికుడిపై సెక్యూరిటీ సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. అతడి లగేజ్‌ను తనిఖీ చేశారు. బ్యాగ్‌లో మొసలి తల ఉండటం చూసి షాక్ అయ్యారు. దానిని స్వాధీనం చేసుకున్నారు. . దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయం విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. జనవరి 6న కెనడా పౌరుడైన వ్యక్తి టొరంటో వెళ్లేందుకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. ఎయిర్ కెనడా విమానం ఎక్కే ముందు సెక్యూరిటీ సిబ్బంది అతడ్ని చెక్ ఇన్ చేశారు. ఆ వ్యక్తిపై అనుమానం రావడంతో టెర్మినల్ 3 వద్ద లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దీంతో ఒక బ్యాగ్‌లో మొసలి తల ఉండటాన్ని సెక్యూరిటీ సిబ్బంది గమనించారు. అతడ్ని అదుపులోకి తీసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.కాగా, కస్టమ్స్ అధికారులు ఆ మొసలి తలను స్వాధీనం చేసుకున్నారు. దానిని గుడ్డతో చుట్టి లగేజ్‌లో అతడు ఉంచినట్లు తెలిపారు. 777 గ్రాముల బరువున్న మొసలి తలను ఢిల్లీకి చెందిన అటవీశాఖ అధికారులు పరిశీలించారు. మొసలి పిల్లకు చెందినదిగా వారు నిర్ధారించారు. దర్యాప్తు కోసం డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్‌కు దానిని పంపారు. ఆ కెనడా పౌరుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోడి పందాల బరులను ధ్వంసం చేసిన పోలీసులు

పెనుగంచిప్రోలు సంక్రాంతి సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామం లోని గార్డెన్స్, ఫంక్షన్ హాల్స్ నందు కోడిపందాలు గాని, పేకాట గాని, గుండాటా గాని మరి ఏ ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గురువారం నాడు ఫంక్షన్ హాల్స్ గార్డెన్స్ నిర్వాహకులకు లకు పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ నోటీసులు జారీ చేసారు. తరువాత కోడిపందాలు నిర్వహణకు సిద్ధం చేసిన బరులను ట్రాక్టర్ తో ధ్వంసం చేసారు.

# బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన దాట్ల ఫౌండేషన్

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ సర్కార్ అనుసంధానంతో.. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ కలిసి.. నగరంలోని బొల్లారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. నిరుద్యోగ యువతతో పాటు ఇతరుల్లో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్కిల్ సెంటర్ పనిచేయనున్నది. ఈ నైపుణ్య శిక్షణా కేంద్రంలో పరిశ్రమల సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు. సమగ్రమైన జీవనోపాధి కల్పించే రీతిలో వ్యక్తులను తీర్చిదిద్దనున్నారు. ఫార్మా, టైలరింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, డిజిటల్ కమ్యూనికేష, రిటేలింగ్ లాంటి రంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షణ ఇవ్వనున్నది. స్థానిక యువత శిక్షణ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ప్రతి శిక్షణా కార్యక్రమం మూడు నెలల పాటు ఉంటుంది. శిక్షణ పొందిన, సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్లు.. ఇక్కడ శిక్షణ ఇస్తారు. ఇక వొకేషనల్ కోర్సులకు కోసం ప్రత్యేకమైన విద్యార్హతలు ఏమీ






అవసరం లేదు. కానీ ఇండస్ట్రియల్ కోర్సుల్లో శిక్షణ పొందాలంటే మాత్రం .. పది లేదా ఐటీఐ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ పూర్తి అయి ఉండాలి. పిల్లలు ఉన్న తల్లులు కూడా ఇక్కడ శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేశారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజాభివృద్ధి సాధించాలన్న తమ అంకితభావానికి ఈ కేంద్రం ఓ గీటురాయి అవుతుందని డాక్టర్ విజయ్ కుమార్ దాట్ల ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ త్రిశన్య రాజు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సమాజ సాధికారత సాధించడం మార్పు వైపు ప్రయాణం అవుతుందని, ఇది కేవలం మిషన్ మాత్రమే కాదు అన్నారు. నిరుద్యోగ యువతలోని సామర్థ్యాన్ని.. బీఈ సిల్క్ సెంటర్ ద్వారా ..ఓ అవకాశంగా మార్చి, సమగ్ర అభివృద్ధి దిశగా, బంగారు భవిష్యత్తును అందించేలా మార్చనున్నట్లు చెప్పారు. ఖాళీగా ఉన్న జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను .. బీఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా దాట్ల ఫౌండేషన్ మార్చింది. వీటిల్లో క్లాస్ రూమ్‌లు, క్యాంటీన్, కౌన్సిలింగ్ రూమ్, ఫార్మా ట్రైనింగ్ ల్యాబ్‌లు, 16 సీట్ల కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సెంటర్‌లో సుమారు 180 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి ఏడాది దాదాపు 720 మంది వరకు ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉన్నది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఈ డైరెక్టర్ ఇదిరా పీ రాజు, లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ సీఈవో గౌతమ్ భట్టాచార్య పాల్గొన్నారు.

# ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బును సీజ్ చేయాలి.. కేజ్రీవాల్ డిమాండ్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ నేతల తీరుపై ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతలు తొక్కని అడ్డదారి లేదని ఆయన విమర్శించారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 7 వరకు ఈ 22 రోజుల వ్యవధిలో న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తమ ఓటును రద్దు చేయాలని కోరుతూ 5,500 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఎందుకు ఓటు రద్దు కోరుతున్నారని సంబంధిత అధికారులు ఆయా దరఖాస్తుదారులను ఫోన్‌లు చేసి అడగ్గా.. అసలు తాము ఓటు రద్దు కోసం దరఖాస్తే చేయలేదని చెప్పారని కేజ్రీవాల్ తెలిపారు. ఇదంతా బీజేపీ కుట్ర అని, తమ పార్టీకి పడవని నిర్ధారించుకున్న ఓట్ల రద్దు కోసం ఆ పార్టీ శ్రేణులే ఇలాంటి దరఖాస్తులు చేశాయని ఆరోపించారు. చాపకింద నీరులా ఢిల్లీలో బీజేపీ పెద్ద కుట్రే నడుపుతోందని అన్నారు. ఢిల్లీలో గత 15 రోజుల నుంచి కొత్త ఓట్ల కోసం 13 వేల దరఖాస్తులు వచ్చాయని కేజ్రీవాల్ తెలిపారు. ఆ దరఖాస్తులు కూడా ఢిల్లీ ఓటర్లు పెట్టుకున్నవి కావని, ఇతర రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా ఉన్న వారిని బీజేపీ ఢిల్లీలో ఓటర్లుగా చేర్పిస్తున్నదని విమర్శించారు. ఇక బీజేపీ న్యూఢిల్లీ అభ్యర్థి పర్వేశ్ వర్మ జాబ్ క్యాంపులు నిర్వహిస్తూ బహిరంగంగా డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. ఈ విధంగా డబ్బులు పంచడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని, కాబట్టి పర్వేశ్ వర్మపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బులు సీజ్ చేయాలని తన డిమాండ్‌ను వినిపించారు.

